క్లుప్తంగా

ఘనంగా ఆలయ వార్షికోత్సవం



నరసరావుపేట రూరల్: లింగంగుంట్ల ఎస్‌ఎస్‌పీ కాలనీలో వేంచేసియున్న నిదానంపాటి అమ్మవారి ఆలయ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆలయాన్ని పూలు, విద్యుత్‌ దీపాలతో అలంకరించారు. అమ్మవారికి ప్రత్యేక అలంకరణ నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్‌ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి వేడుకల్లో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపారు. భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. గ్రామ మాజీ సర్పంచ్‌ పొన్నపాటి ఈశ్వర్‌రెడ్డి, సానికొమ్ము కోటిరెడ్డి, మోరా సాంబిరెడ్డి, నారాయణరెడ్డి, ఆలయ ధర్మకర్తలు బాణా దుర్గారెడ్డి, సంధ్యాల సత్యనారాయణరెడ్డి, పొన్నపాటి పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే శావల్యాపురం రాక

శావల్యాపురం: జాతీయ సైన్సు దినోత్సవం సందర్భంగా స్థానిక శ్రీరామా పబ్లిక్‌ పాఠశాల్లో సోమవారం జరిగే సైన్స్‌ ఎగ్జిబిషన్‌కు ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు హాజరుకానున్నారని పాఠశాల కరస్పాండెంట్‌ కేవీఆర్‌ మోహన్‌చందు ఆదివారం తెలిపారు. ఈకార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు తమ మేధస్సుకు పదును పెట్టి విద్యాపరంగా నేర్చుకున్న వివిధ సైన్సు ప్రదర్శనలు చేస్తారన్నారు.

లక్ష గోవింద నామార్చన హోమం



వినుకొండ టౌన్‌: లక్ష గోవింద నామార్చన కార్యక్రమాన్ని పట్టణంలోని శ్రీనివాస నగర్‌లోని అలివేలు మంగ పద్మావతి సమేత వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఆదివారం ఆలయ ప్రధాన అర్చకుడు ఎస్‌.శ్రావణ్‌ కుమార్‌, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో 158 మంది మహిళా భక్తులచే నిర్వహించడం జరిగిందని ఆలయ అధ్యక్షుడు రెడ్డి బంగారయ్య తెలియ చేశారు. అనంతరం భక్తులకు స్వామివారి తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాళ్ల రామకోటేశ్వరరావు, అచ్యుత సుబ్బారావు, వెంకట సుబ్బయ్య, అన్న వీరబ్రహ్మం, గుడిపాటి కోటేశ్వరరావు, గుడిపాటి బాలసుబ్రహ్మణ్యం, మోటమర్రి నాగేశ్వరరావు, కమిటి సభ్యులు, ఆలయ సిబ్బంది, మహిళా భక్తులు పాల్గొన్నారు.

ఆరోగ్య మిత్రలకు ఉద్యోగ భద్రత కల్పించాలి

వినుకొండ(నూజెండ్ల): నవరత్నాల్లో భాగమైన డాక్టర్‌ వైఎస్సార్‌ ఆరోగ్య శ్రీ పథకంలో పనిచేస్తున్న ఆరోగ్య మిత్రల జీవితాల్లో వెలుగులు నింపాలని ఆంధ్రప్రదేశ్‌ ఆరోగ్య మిత్ర దళిత, గిరిజన కాంట్రాక్ట్‌ ఉద్యోగుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు మాచర్ల బుజ్జి, రాష్ట్ర కార్యదర్శి కాకాని అప్పారావులు ప్రభుత్వాన్ని కోరారు. పట్టణంలోని ఓ ప్రైవేటు కార్యాలయంలో ఆదివారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఆరోగ్య శ్రీ పథకంలో 15 సంవత్సరాలుగా పనిచేస్తున్న వారికి గుర్తింపు కేడర్‌ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 11వ పీఆర్‌సీలో నష్టపోయిన ఔట్‌సోర్సింగ్‌ ఉద్యోగులకు 30శాతం జీతాలు పెంచాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగుల వలే సాధారణ, సిక్‌ లీవులు ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న ఆరోగ్య మిత్రల జీతాలను వెంటనే చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో శ్రీను, హరినాయక్‌, హనుమంతు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

గోడౌన్‌లో అగ్నిప్రమాదం



నాదెండ్ల: గణపవరం రాజీవ్‌గాంధీ కాలనీ సమీపంలో ఉన్న కృష్ణవేణి సీడ్స్‌ గోడౌన్‌లో ఆదివారం అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఫైర్‌ సిబ్బంది తెలిపిన వివరాల మేరకు మధ్యాహ్నం 1.30 గంటల సమయంలో సీడ్‌ కంపెనీ గోడౌన్‌లో తూర్పు వైపున మంటలు వ్యాపించాయి. సమాచారం అందుకున్న చిలకలూరిపేట ఫైర్‌ సిబ్బంది సకాలంలో అక్కడకు చేరుకుని మంటలను అదుపు చేశారు. గోడౌన్‌ ప్రాంగణంలో ఇటీవల యాజమాన్యం చెత్తాచెదారాలు తొలగించి ఒక మూలన పడవేశారు. దీంతో అటుగా వెళ్లే ఆకతాయిలు సిగిరేట్‌ పడవేయటంతో మంటలు వ్యాపించాయని అనుమానిస్తున్నారు. వ్యర్థాల్లో కెమికల్‌ డ్రమ్‌ ఉండటంతో మంటలు తీవ్రమయ్యాయి. సకాలంలో మంటలు ఆర్పటంతో గోడౌన్‌ సమీపంలో కాలనీ వాసులు ఇళ్లకు ప్రమాదం తప్పినట్లయింది. ఎలాంటి ఆస్తినష్టం సంభవించలేదు.

తప్పుడు కథనాల ఈనాడును బహిష్కరించాలి



ఈనాడు ప్రతులను దహనం చేస్తున్న విద్యార్థులు, నాయకులు



అంబేడ్కర్‌ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

చిలకలూరిపేట: ప్రభుత్వంపై తప్పుడు కథనాలు ప్రచురిస్తున్న ఈనాడు పత్రికను బాయ్‌కాట్‌ చేయాలని వైఎస్సార్‌ కాంగ్రెస్‌ పార్టీ నాయకులు కోరారు. రాజ్యాంగాన్ని అపహాస్యం చేసేలా తప్పుడు రాతలతో ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూస్తున్న ఈనాడు పత్రిక వైఖరికి నిరసనగా పట్టణంలోని ఎన్‌ఆర్‌టీ సెంటర్‌లో డాక్టర్‌ బీఆర్‌ అంబేడ్కర్‌ విగ్రహం వద్ద వైఎస్సార్‌ సీపీ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో ఈనాడు పత్రిక ప్రతులను ఆదివారం దహనం చేశారు. ముందుగా డాక్టర్‌ బీఆర్‌ అంబేడ్కర్‌ విగ్రహానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పార్టీ పల్నాడు జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు సయ్యద్‌ సిరాజ్‌ మాట్లాడుతూ ప్రజల్లో ప్రతిష్ట కోల్పోయి రాజకీయ సమాధియైన చంద్రబాబును, టీడీపీని పునర్జీవింపజేసేందుకు ప్రభుత్వంపై బురద జల్లుతూ తప్పుడు కథనాలు ప్రచురించటం ఎక్కడి జర్నలిజమని నిలదీశారు. ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌పై, ప్రభుత్వంపై అనునిత్యం దుష్ప్రచారం పాత ఫొటోలను అచ్చువేయించిన రామోజీరావు దొంగలా దొరికిపోయాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌ మోహన్‌రెడ్డి అత్యధికంగా బీసీలకు ఎమ్మెల్సీలుగా అవకాశం కల్పించటంతో ప్రజల దృష్టి మళ్లించేందుకు టీడీపీ, ఎల్లో మీడియా డ్రామాలాడుతున్నాయని విమర్శించారు. తప్పుడు, అసత్య కథనాలు ప్రచురిస్తూ చంద్రబాబు రక్షకుడిలా రామోజీరావు వ్యవహరిస్తున్నారని, అది కేవలం రాజకీయ ఆరాటం తప్పించి ఎలాంటి మేలు జరగదని ప్రజలు జరుగుతున్న వాస్తవాలను గ్రహించే స్థితిలో లేరనుకోవడం పొరపాటని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌ సీపీ పల్నాడు జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు సయ్యద్‌ సిరాజ్‌, వ్యవసాయ మార్కెట్‌ కమిటీ మాజీ చైర్మన్‌ బొల్లెద్దు చిన్నా, పార్టీ పట్టణ అధ్యక్షుడు పఠాన్‌ తలహాఖాన్‌, నాయకులు షేక్‌ బాజి, బేరింగ్‌ మౌలాలి, దాసరి మర్దు, సయ్యద్‌ మునీర్‌, విష్ణునాయక్‌ పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతికి నవరత్నాలు దోహదం



మహిళలకు సంక్షేమ పథకాల కరపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు

గడప గడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు

శావల్యాపురం: పేదప్రజలు అభ్యున్నతికి నవరత్న పథకాలు ఎంతగానో దోహదపడుతున్నాయని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. ఆదివారం మండలంలోని వేల్పూరు గ్రామపంచాయతీ శివారు గ్రామమైన వెలమవారిపాలెం గ్రామంలో గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. తొలుత ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం మంజూరు చేసిన సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు మాట్లాడుతూ వెలమవారిపాలెం గ్రామంలో జలజీవన్‌ మిషన్‌ పథకంలో భాగంగా రూ.76 లక్షలు నిధులు ప్రభుత్వం మంజూరు చేసిందని త్వరలో పనులు ప్రారంభించి ఇంటింటి నీటికుళాయిలు ద్వారా తాగునీరు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. మండలంలో నాడు-నేడు పథకంలో రూ.27 లక్షల వ్యయంతో ప్రభుత్వ పాఠశాలలకు కొత్తరూపునిచ్చామన్నారు. రూ. 4లక్షలతో సీసీ డ్రైన్స్‌ పనులు చేసినట్లు చెప్పారు. సర్పంచ్‌ రంతు శ్రీనివాసరావు, ఎంపీపీ ముండ్లమూరి సుహాసిని అనిల్‌కుమార్‌, సొసైటీ చైర్మన్‌ నాగులపాటి చెన్నయ్య, వైఎస్సార్‌ సీపీ మండల కన్వీనర్‌ భీమని అంకారావు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు స్వర్ణాల వెంకట్రావు, ఉప సర్పంచ్‌ మారాసు రామయ్య, నాయకులు ఉజ్జినేని కాంతారావు, రేటినేని అంజయ్య, రాష్ట్ర కాపుయువసేన అధ్యక్షుడు కర్ణా శ్రీనివాసరావు, మలిశెట్టి నరేష్‌ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ముగిసిన తిరునాళ్ల



కాంతులీనుతున్న ప్రభపై మాట్లాడుతున్న నాయకులు

యడ్లపాడు: కారుచోల గుత్తావారిపాలెం గ్రామల మధ్య సాగర్‌కాల్వ ఒడ్డున వేంచేసి ఉన్న విఘ్నేశ్వర స్వామి 32వ వార్షిక తిరునాళ్ల వేడుకలు ముగిశాయి. శనివారం రాత్రి అంగరంగ వైభవంగా కొనసాగిన ఈ వేడుకల్లో భాగంగా కారుచోల నుంచి గుత్తావారిపాలెం వరకు అలాగే ఆలయానికి భారీ విద్యుత్‌ దీపాలంకరణలు చేశారు. భక్తులను స్వాగతిస్తూ అడుగడుగున ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. కారుచోల-గుత్తావారిపాలెం, జాలాది, గనికపూడి గ్రామాలకు ఏకం చేస్తూ భక్తులు రాకపోకలతో రద్దీగా మారాయి. ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు ఆలయం వద్ద భక్తులు బారలు తీరారు. స్వామిని దర్శించుకున్న వారందరికీ కమిటీ సభ్యులు ప్రత్యేక ప్రసాదాలు వితరణ చేశారు. అలాగే తిరునాళ్లకు కారుచోల నుంచి నాలుగు భారీ విద్యుత్‌ ప్రభలు, ప్రత్తిపాడు మండలం గనికపూడి గ్రామానికి చెందిన మరో విద్యుత్‌ ప్రభ స్వామి ఆలయం చెంత కొలువుదీరి కాంతులీనాయి. ఆలయంలో ఆధ్యాత్మిక, ప్రభల వద్ద సాంస్కృతిక కార్యక్రమాలతో రాత్రంగా జాగారం చేశారు.

స్వామిని దర్శించుకున్న వైఎస్సార్‌ సీపీ నాయకులు..

తిరునాళ్ల సందర్భంగా వైఎస్సార్‌ సీపీ నియోజకవర్గ, మండల, గ్రామస్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులు ఆలయాన్ని సందర్శించి స్వామి ప్రత్యేకపూజలు చేశారు. పంటలు సమృద్ధిగా పండి, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలతో గ్రామాల మధ్య ఐక్యతా భావం కలుగుతుందని చెప్పారు. వ్యవసాయ మార్కెట్‌ కమిటీ చైర్మన్‌ తోట రాజేంద్రప్రసాద్‌, వైఎస్‌ చైర్మన్‌ ఎం.వీరారెడ్డి, మున్సిపల్‌ చైర్మన్‌ షేక్‌ రఫాని, సీనియర్‌ నాయకుడు విడదల గోపీనాథ్‌, ఘంటా శంకర్‌, గుత్తా వేమలయ్య, రాచమంటి చింతారావు, సర్పంచ్‌ వడ్డేపల్లి నరసింహరావు, జాజుల వెంకటశివ, నారపరెడ్డి, సాంబశివరావు, ముజాఫా, వైఎస్‌, జార్జి, సాయిరెడ్డి పాల్గొన్నారు.

వైభవంగా పువ్వాడమ్మ తిరునాళ్ల



ప్రత్యేక అలంకారంలో అమ్మవారు

వినుకొండ(నూజెండ్ల): మండలంలోని పువ్వాడ గ్రామంలో వేంచేసి ఉన్న పువ్వాడమ్మ తిరునాళ్ల ఆదివారం వైభంగా జరిగింది. గ్రామ దేవత పువ్వాడమ్మ తిరునాళ్లకు పెద్దసంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఉపవాసం ఉన్న మహిళలు అమ్మవారికి పొంగళ్లు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. మెక్కుబడి ప్రభలను, ఎడ్ల బండ్లను దేవాలయం చుట్టూ ప్రదక్షిణలు చేయించి సంప్రదాయాన్ని చాటుకున్నారు. గ్రామ దేవతకు పసుపు కుంకుమలు, నూతన వస్త్రాలు, గాజులు సమర్పించారు. తిరునాళ్ల సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌ సీపీ నేత మక్కెన మల్లికార్జునరావు, ఆలయ ధర్మకర్తలు అప్పరాజు వెంకటనారాయణ పాల్గొని అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. తిరునాళ్లకు ఉమ్మడి గుంటూరు జిల్లానుంచే కాకుండా ఉమ్మడి ప్రకాశం జిల్లా మక్కెనవారిపాలెం, జమ్ములమడక, అద్దంకి, బీమారం గ్రామాలనుంచి భక్తులు తరలివచ్చారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన పూజారి కాసుల గోవిందరాజులు ఆధ్వర్యంలో అమ్మవారిని పట్టువస్త్రాలతో పూలమాలలతో ప్రత్యేక అలంకారాలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. భారీవిద్యుత్‌ ప్రభలతోపాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఐనవోలు పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేశారు.

ఎల్‌ఐసీ ఏజెంట్ల నూతన కార్యవర్గం

వినుకొండ టౌన్‌: ఎల్‌ఐసీ ఏజెంట్లు సమైక్యంగా పోరాడి తమ కోర్కెలు సాధించుకోవాలని జోనల్‌ లియాఫీ అధ్యక్షుడు మార్కండేయులు పేర్కొన్నారు. స్థానిక ఎల్‌ఐసీ కార్యాలయంలో ఎల్‌ఐసీ ఏజెంట్ల సర్వ సభ్య సమావేశం హరనాథ్‌ బాబు అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. ఆయనతోపాటు డివిజన్‌ అధ్యక్షుడు రాంబాబు పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కలిసి కట్టుగా ఉండి సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. కార్యక్రమంలో భాగంగా ఎల్‌ఐసీ ఏజెంట్ల నూతన కార్యవర్గం ఎన్నిక నిర్వహించగా చెరుకూరి హరనాథ్‌ బాబు మరోమారు ఏకగ్రీవంగా అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. సెక్రటరీగా కాకుమాను కోటేశ్వరరావు, కోశాధికారిగా గోదా ఏడుకొండలు రెడ్డి, ఉపాధ్యక్షులుగా చింతా ఆదిరెడ్డి, గోలి వెంకటేశ్వరరావు, కాళ్ల విజయ్‌ కుమార్‌, జడ్డా శ్రీను, ఆర్గనైజింగ్‌ సెక్రటరీగా మాదాల హనుమంతరావు, జాయింట్‌ సెక్రటరిగా పాలడుగు నాగమల్లేశ్వరరావు, డీవీ సుబ్బయ్య, రొడ్డ రాంరెడ్డి, గౌరవ అధ్యక్షుడిగా చెరుకూరి కోటి రామమూర్తి, గౌరవ సలహాదారుగా గాలి రమణలను ఏకగ్రీవంగా తోటి సభ్యులు ఆమోదించారు. నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం చేశారు. జోనల్‌, డివిజన్‌ నాయకులు, ఏజెంట్స్‌ పాల్గొన్నారు.

1న అభయాంజనేయ స్వామి తిరునాళ్ల

రొంపిచర్ల: మండలంలోని గోగులపాడు గ్రామంలో వేంచేసి ఉన్న సువర్చలా సమేత అభయాంజనేయ స్వామి దేవాలయ 29వ వార్షికోత్సవం బుధవారం నిర్వహించనున్నట్లు ఆలయ ప్రధాన అర్చకుడు కృష్ణమాచార్యులు తెలిపారు. మార్చి 1వ తేదీన నిర్వహించే వార్షికోత్సవ తిరునాళ్ల సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. స్వామివారి భజన కార్యక్రమంతో పాటు, సాంస్కృతిక కార్యక్రమాలు గ్రామస్తులు ఏర్పాటు చేస్తున్నారన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని తీర్థప్రసాదాలను స్వీకరించాలని కోరారు.

1న లక్ష్మీతిరుపతమ్మ విగ్రహ ప్రతిష్ట..

శావల్యాపురం: మండలంలోని వేల్పూరు గ్రామంలో బీసీ కాలనీలో నూతనంగా గోపయ్య స్వామి లక్ష్మీ తిరుపతమ్మ ప్రతిష్టా కార్యక్రమంగా మార్చి 1వ తేదీన జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈసందర్భంగా సోమవారం ఉదయం వేదపండితులు వేదమంత్రాలు, మేళతాళాలు నడుము దంపతులచే హోమాలు నిర్వహిస్తామన్నారు. ఈనెల 28న విగ్రహాలను గ్రామ పురవీధుల్లో ఊరేగింపు వైభవంగా చేస్తామన్నారు. మార్చి 1వ తేదీన ఉదయం అమ్మవారి విగ్రహాలు ప్రతిష్టా కార్యక్రమాలతో పాటు వేడుకల్లో పాల్గొన్న భక్తులకు అన్నదానం ఏర్పాటు చేస్తామన్నారు.

పేకాట రాయుళ్ల అరెస్ట్‌

బొల్లాపల్లి: మండలంలోని మన్నేపల్లి తండాలో పేకాట స్థావరంపై దాడి చేసినట్లు బండ్లమోటు ఎస్‌ఐ జె.బలరాంరెడ్డి ఆదివారం తెలిపారు. సమాచారం మేరకు తండాలో పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని రూ.7,400 నగదును స్వాధీనపరచుకున్నట్లు ఎస్‌ఐ తెలిపారు. దాడిలో పోలీస్‌ సిబ్బంది పాల్గొన్నారు.

స్విమ్మర్లకు సత్కారం



సత్కారం అందుకుంటున్న నిమ్మగడ్డ, పోతుగంటి

సత్తెనపల్లి: ఈత పోటీల్లో ప్రతిభావంతులను ఆర్యవైశ్య సేవా సమితి అధ్యక్షుడు వెలుగురి శరత్‌బాబు సత్కారించారు. పట్టణంలోని వావిలాల స్మృతి వనంలోని డెక్‌ వేవ్‌లో ఆదివారం అభినందన కార్యక్రమం జరిగింది. విజయవాడలో జరిగిన 23వ కృష్ణా రివర్‌ క్రాస్‌ స్విమ్మింగ్‌ పోటీల్లో సత్తెనపల్లి బృందం నుంచి పాల్గొని, మూడవ బహుమతి అందుకొన్న నిమ్మగడ్డ హనుమంతురావు, ఈత పోటీల్లో పాల్గొంటూ ప్రజల్లో అవగాహన కల్పిస్తున్న పోతుగంటి నరసింహరావును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్వామి వివేకానంద చైతన్య భారతి జిల్లా అధ్యక్షుడు డాక్టర్‌ జి.శ్రీధర్‌, గని, నన్నే, దాసరి తిరుపతిరావు, కాపుగంటి వెంకటరత్నం, సమితి గౌరవ అధ్యక్షుడు జమిలి రాధా కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి దివ్వెల శ్రీనివాసరావు, కోశాధికారి మద్ది వెంకటేశ్వర రావు, కొత్తూరి విశ్వేశ్వరరావు పాల్గొన్నారు.

చిత్రకారుడు ప్రసాదరావుకు ఇండియన్‌ ఐకాన్‌ అవార్డు



బి.ప్రసాదరావును సత్కరిస్తున్న ట్రస్ట్‌ సభ్యులు

వినుకొండ(నూజెండ్ల): పట్టణానికి చెందిన చిత్రకారుడు బి. ప్రసాదరావుకు ఇండియన్‌ ఐకాన్‌ అవార్డు లభించింది. గత 40 సంవత్సరాలుగా చిత్రకళారంగంలో ఎన్నో విభిన్నమైన చిత్రకళాఖండాలను సృష్టించినందుకు గిన్నిస్‌ వరల్డ్‌, కళాసామ్రాట్‌, సీసీకేఎస్‌ అవార్డులు తనకు వచ్చినట్లు ఆయన ఆదివారం వివరించారు. అలాగే విజ్‌డమ్‌ చారిటబుల్‌ ట్రస్ట్‌ ఆధ్వర్యంలో ఇండియన్‌ ఐకాన్‌ అవార్డు లభించడం చాలా ఆనందంగా ఉందన్నారు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో జరిగిన ఓ కార్యక్రమంలో పలువురు ప్రముఖుల చేతుల మీదుగా అవార్డు అందుకున్నట్లు తెలిపారు. అవార్డుకు ఎంపికైన ప్రసాదరావును పట్టణానికి చెందిన పలువురు అభినందించారు.

గుర్తుకొస్తున్నాయి..!



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వవిద్యార్థులు

‘శ్రీసుబ్బరాయ’లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నరసరావుపేట ఈస్ట్‌: శ్రీసుబ్బరాయ అండ్‌ నారాయణ కళాశాల పూర్వవిద్యార్థుల సమ్మేళనం ఆదివారం కళాశాల ఆడిటోరియంలో నిర్వహించారు. కళాశాలలో 1985-89 విద్యాసంవత్సరంలో బీకాం చదివిన విద్యార్థులు సమ్మేళనంలో పాల్గొని సందడి చేశారు. దాదాపు మూడున్నర దశాబ్దాల అనంతరం కలుసుకున్న నాటి మిత్రుల ఆత్మీయ పలకరింపులు, ఆలింగనాలతో కళాశాల ప్రాంగణంలో సందడి నెలకొంది. తమ మిత్రుల యోగక్షేమ సమాచారాలు, కుటుంబ సభ్యుల వివరాలు తెలుసుకుని ఆనంద క్షణాలను గడిపారు. తమకు నాడు పాఠాలు బోధించిన అధ్యాపకులు సి.సత్యనారాయణ, వై.సత్యనారాయణ, కె.రాజాశంకరరావు, కె.రామసుబ్బయ్యలను ఘనంగా సత్కరించారు. పూర్వ విద్యార్థులు వి.శ్రీనివాసరెడ్డి, కె.శేషతల్పశాయి, కోట సాంబశివరావు, ఎం.శివప్రసాదు, బి.దివాకర్‌ తదితరులు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

ఇమ్మానుయేలు తెలుగు బాప్టిస్ట్‌ చర్చి నూతన కార్యవర్గం



నూతన కార్యవర్గంచే ప్రమాణస్వీకారం చేయిస్తున్న పాస్టర్‌ పి.ఫిలిప్‌

వినుకొండ(నూజెండ్ల): పట్టణంలోని నరసరావుపేట రోడ్డులోని ఇమ్మానుయేలు తెలుగు బాప్టిస్ట్‌ చర్చి నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చర్చి ఆవరణలో ఆదివారం జరిగిన సమావేశంలో సంఘ అధ్యక్షుడిగా పందుల సాల్మన్‌రాజు, వైస్‌ ప్రెసిడెంట్‌గా శిఖా ఆనందరావు, వైస్‌ సెక్రటరీగా కట్టెంపూడి నాగేశ్వరరావు, ట్రెజరర్‌గా పాలెపోగు దానియేలు, సభ్యులుగా యెనుబరి వరప్రసాద్‌, బెజవాడ రూబెన్‌రాజు, కత్తి జాన్‌కృపాదానం, గుంటూరు అబ్రహాం లింకన్‌, కట్టెంపూడి మణిరాజ, పులిమెల కిరణ్‌ కుమార్‌, పచ్చిగొర్ల ప్రభాకర్‌, దోరడ్ల పోలయ్య, కొండ్రముట్ల పృథ్వీరాజ్‌, గొల్లపూడి జాన్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం సంఘ కాపరి రెవ.పత్రా ఫిలిప్‌ నూతన కమిటీ సభ్యులచే ప్రమాణస్వీకారం చేయించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. సంఘ పెద్దలు బేతం శ్యాంప్రసాద్‌, చాట్ల రామయ్య, గద్దల ప్రేమనాథ్‌ ప్రకాష్‌, గద్దల ఆశీవరప్రసాద్‌, జడ్పీ కో-ఆప్షన్‌ మెంబరు గుండాల స్వెనోమ్‌, మున్సిపల్‌ వైస్‌ చైర్మన్‌ బేతం గాబ్రియేలు, వందనం, పందుల ఫిలిప్‌, కొదమల కాలేబురాజు, సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ మార్పులపై అధ్యయనం అవసరం

ఎమ్మెల్సీ కేఎస్‌ లక్ష్మణరావు



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ లక్ష్మణరావు

నరసరావుపేట ఈస్ట్‌: విద్యారంగంలో చోటుచేసుకుంటున్న మార్పులను ఉపాధ్యాయులు అధ్యయనం చేయాలని ఎమ్మెల్సీ కేఎస్‌ లక్ష్మణరావు సూచించారు. నూతన విద్యావిధానం వలన జరిగే పరిణామాలను గుర్తించాలని తెలిపారు. పీఎన్‌సీ అండ్‌ కేఆర్‌ కళాశాల ఆడిటోరియంలో ఆదివారం యూటీఎఫ్‌ పల్నాడుజిల్లా ప్రథమ కౌన్సిల్‌ సమావేశం నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు పి.ప్రేమ్‌కుమార్‌ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్సీ లక్ష్మణరావు మాట్లాడుతూ, విద్యారంగంలో వస్తున్న మార్పులు, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేందుకు తీసుకోవలసిన చర్యలను వివరించారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. సమావేశంలో యుటీఎఫ్‌ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేఎస్‌ఎస్‌ ప్రసాదు, రాష్ట్ర నాయకులు మల్లేశ్వరరావు, ఎం.హనుమంతరావు, ఎస్‌.కుమారరాజా, ఎ.నాగేశ్వరరావు, ఎస్‌.సుందరరావు పాల్గొన్నారు.

అ‘పూర్వ’ సమ్మేళనం



తమకు విద్యనేర్పిన గురువులతో పూర్వ విద్యార్థులు

గణపవరం హైస్కూలులో మూడు దశాబ్దాల తర్వాత కలుసుకున్న మిత్రులు

నాదెండ్ల: మూడున్నర దశాబ్దాల క్రితం కలిసి చదువుకున్న పూర్వ విద్యార్థులు కలుసుకోవటంతో ఆ పాఠశాలలో సందడి వాతావరణం నెలకొంది. గణపవరం శ్రీ కెల్లంపల్లి భద్రాచలం జిల్లా పరిషత్‌ ఉన్నతపాఠశాలలో 1988-89 బ్యాచ్‌ పదో తరగతి పూర్తి చేసుకున్న నాటి విద్యార్థులు ఆదివారం సమ్మేళనం నిర్వహించారు. 75 మంది బ్యాచ్‌ విద్యార్థులు ఉండగా, 53 మంది హాజరయ్యారు. విదేశాల్లో, వివిధ ప్రాంతాలు, ఉద్యోగాలు, వ్యాపారాల్లో స్థిరపడిన వారంతా సొంతూళ్లకు చేరుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి హాజరయ్యారు. అలనాటి ఊసులను చెప్పుకుని మురిసిపోయారు. తమకు విద్య నేర్పిన గురువులు తొండెపు రాధాకృష్ణయ్య, వీరయ్య మాస్టార్లను పూలమాలలు, శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను అందించారు. అనంతరం మృతిచెందిన గురువులు, తోటి విద్యార్థులకు సంతాపం తెలిపారు. తమ బ్యాచ్‌లో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న ఇరువురిని ఆర్థికంగా ఆదుకోవాలని తీర్మానించారు. భవిష్యత్తులో పాఠశాలకు కావలసిన ఫర్నీచర్‌ను సమకూర్చాలని నిర్ణయించారు. సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటపాటలతో ఉదయం 9 గంటలకు ప్రారంభమైన సమ్మేళనం సాయంత్రం 5 గంటల వరకూ సాగింది. కార్యక్రమాన్ని వలేటి సుబ్బారావు, కాటన్‌ రహమాన్‌, బెల్లంకొండ శ్రీనివాసరావు, కాటా ఉష, మంజులాభార్గవి, రాజేశ్వరిలు పర్యవేక్షించారు.

గణపవరం విద్యార్థులకు కలెక్టర్‌ ప్రశంసలు



విద్యార్థులకు మెమొంటోలు అందిస్తున్న కలెక్టర్‌ ఎల్‌.శివశంకర్‌

నాదెండ్ల: గణపవరం శ్రీ కెల్లంపల్లి భద్రాచలం జిల్లా పరిషత్‌ ఉన్నత పాఠశాల విద్యార్థులను జిల్లా కలెక్టర్‌ శివశంకర్‌ అభినందించారు. శనివారం ఈ పాఠశాలకు చెందిన విద్యార్థులు పత్తిపాటి నాగయశ్వంత్‌ (10వ తరగతి) వజ్రాల కార్తికరెడ్డి (9) సీహెచ్‌ సాత్విక (8)లు ఇటీవల చెకుముకి సైన్స్‌ టాలెంట్‌ టెస్ట్‌లో రాష్ట్రస్థాయిలో మొదటి స్థానం సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించి మెమొంటోలను అందించారు. మీ పాఠశాలకు త్వరలో వస్తానంటూ కలెక్టర్‌ వారితో చెప్పారు. పల్నాడు జిల్లాలోని జిల్లా పరిషత్‌, కస్తూర్బాగాంధీ, మోడల్‌ పాఠశాలలకు చెందిన ఒక్కో పాఠశాల నుంచి ముగ్గురు విద్యార్థులతో ప్రతి శనివారం జిల్లా కలెక్టర్‌ ఎల్‌.శివశంకర్‌ ముఖాముఖి నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా శనివారం గణపవరం జిల్లా పరిషత్‌ ఉన్నత పాఠశాల విద్యార్థులతో మాట్లాడారు. పాఠశాలలో ఉత్తీర్ణత శాతం, స్పోర్ట్స్‌లో విద్యార్థుల ప్రతిభ తదితర అంశాలపై ఉపాధ్యాయులను అభినందించారు. విద్యార్థుల వెంట హెచ్‌ఎం టి.సత్యనారాయణ, గణిత ఉపాధ్యాయుడు వెంకటరమణ ఉన్నారు.